
ప్రథమ అధ్యక్షత్వ సందేశము, జనవరి 2017



# కేంద్రము వైపు లక్ష్యముంచుట

అధ్యక్షులు డైటర్ఎఫ్. ఉక్ డార్ఫ్ చేత
ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులు

ఇటీవల, నేను ఒక జనుల గుంపు విలువిద్య కళను సాధన చేయటం నేను చూసాను. గమనించుట ద్వారా, విల్లు మరియు బాణమును ప్రవీణతను పొందటానికి, సమయము మరియు సాధన అవసరమని నాకు స్పష్టమయ్యింది.

ఖాళీ గోడ వైపు బాణము వేయుట మరియు బాణముల చుట్టూ గురి చూచుట ద్వారా సాధించిన విలుకానిగా ఉండుటకు కీర్తిని మీరు వృద్ధి చేయగలరని నేను అనుకోవటం లేదు. మీరు లక్ష్యమును కనుగొని మరియు దానిని గురి చూచు కళను నర్చుకోవాలి.

## లక్ష్యములను రంగు వేయుట

మొదట గురి చూచి మరియు తరువాత లక్ష్యమును గీయుట కాస్త అర్థహితమైనదిగా కనబడవచ్చు కాని కొన్నిసార్లు జీవితము యొక్క ఇతర పరిస్థితులలో అదే ప్రవర్తనను మనల్ని మనం అద్దములో చూసుకోవచ్చు.

సంఘ సభ్యులుగా మనము, సువార్త కార్యక్రమాలు, సమస్యలు, మరియు ఆసక్తికరమైనవి, ముఖ్యమైనవి, లేక మనకు ఆనందకరమైనవిగా కనబడు సిద్ధాంతములు కూడా, మనల్ని మనం చేర్చుకొనే స్వభావాన్ని మనం కలిగియుంటాము. సువార్త యొక్క కేంద్రము వద్ద మధ్యలో లక్ష్యముంచుతున్నామని నమ్మునట్లు చేస్తు, మనము వాటి చుట్టూ లక్ష్యాలను ఉంచుటకు శోధించబడతాము.

ఇది చేయటానికి సులువైనది.

యుగములంతటా మనము దేవుని ప్రవక్తలనుండి సలహా మరియు ప్రేరేపణను పొందాము. మనము సంఘ ప్రచురణలు, పుస్తకాలు మరియు చేతి పుస్తకాల నుండి నడిపింపు మరియు స్పష్టీకరణను కూడా పొందుతాము. మనము మనకిష్టమైన సువార్త విషయాలను సులభంగా ఎంపిక చేయగలము, దాని చుట్టూ గురిని గీయగలము, మరియు సువార్త యొక్క కేంద్రమును మనము గుర్తించగలము.

## రక్షకుడు స్పష్టపరచెను

ఇది మన కాలమునకు ప్రత్యేకమైన సమస్య కాదు. ప్రాచీనముగా, మత నాయకులు వర్గీకరణ, క్రమపరచుట, మరియు చర్చించుట ద్వారా చాలా సమయాన్ని గడిపారు.

ఒకరోజు ఒక గుంపు మత నాయకుల పండితులు రక్షకుడిని వివాదములోనికి లాగటానికి ప్రయత్నించారు. కొందరే అంగీకరించిన విషయముపై ఆలోచించమని వారు ఆయనను అడిగారు.

"బోధకుడా," "ధర్మశాస్త్రమలో ముఖ్యమైన ఆజ్ఞ ఏదని?" వారు ఆయనను అడిగారు.

యేసు ఎలా జవాబిచ్చాడో మనందరికి తెలుసు: "నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ మనస్సుతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే.

"ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ.

"నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞ దానివంటిదే.

"ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమై యున్నవి." [1]

దయచేసి చివరి వాక్యమును గమనించుము: “ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమై యున్నవి.”

రక్షకుడు మనకు కేవలము లక్ష్యమును చూపించాడు, కాని ఆయన గురిని కూడా గుర్తించాడు.

## లక్ష్యమును గురి చూచుట

సంఘ సభ్యులుగా, మనము యేసుక్రీస్తు యొక్క నామమును మనపై ధరించుటకు నిబంధన చేసాము. ఈ నిబంధనలో అంతర్గతమైనది ఏమనగా, దేవుని గురించి నేర్చుకొనుటకు, ఆయనను ప్రేమించుటకు, ఆయనను గౌరవించుటకు, ఆయన మార్గములో నడుచుటకు, మరియు ఆయన యొక్క సాక్షులుగా స్థిరముగా నిలబడుటకు మనము ప్రయాసపడతామనే అవగాహనను కలిగియున్నది.

దేవుని గురించి మనము ఎక్కువ నేర్చుకొని మరియు మన కొరకు ఆయన ప్రేమను అనుభూతి చెందే కొద్దీ, యేసుక్రీస్తు యొక్క అంతములేని త్యాగము దేవుని యొక్క దైవిక వరముగా మనము ఎక్కువగా గ్రహిస్తాము. దేవుని యొక్క ప్రేమ, నిజమైన పశ్చాత్తాపము యొక్క మార్గమును ఉపయోగించుటకు మనల్ని ప్రేరేపించును. ఈ ప్రక్రియ మనము మన చుట్టూ ఉన్నవారి కొరకు గొప్ప ప్రేమను మరియు కనికరమును కలిగియుండుటకు సాధ్యపరచును. మనము లేబుల్ దాటి చూచుటను నేర్చుకుంటాము. మనము ఇతరులను వారి పాపములు, పొరపాట్లు, లోపాలు, రాజకీయ నమ్మకాలు, జాతీయతలు, లేక శరీర రంగు చేత విమర్శించుటకు లేక నిందించుటకు శోధనను మనము ఎదురిస్తాము.

మనము చూచు ప్రతీ ఒక్కరు మన పరలోక తండ్రి యొక్క బిడ్డగా—మన సహోదరుడు లేక సహోదరిగా చూస్తాము.

మనము ఇతరులను, ప్రత్యేకంగా ప్రేమించుట సులువు కాని వారిని కూడా అవగాహన మరియు ప్రేమతో చేరుకుంటాము. మనము దుఖపడువారితో దుఖపడతాము మరియు ఆదరణ అవసరమైన వారిని ఆదరిస్తాము. [2]

సరియైన సువార్త లక్ష్యము గురించి బాధపడనవసరము లేదని మనము గ్రహిస్తాము.

రెండు గొప్ప ఆజ్ఞలే లక్ష్యము. ఈ రెండు ఆజ్ఞలపై సమస్త చట్టము మరియు ప్రవక్తలు ఆధారపడియున్నవి. మనము దీనిని అంగీకరించినప్పుడు, మిగిలిన మంచి విషయాలు సరియైన స్థానములో ఉంటాయి.

మన ప్రధాన దృష్టి, ఆలోచనలు, మరియు ప్రయత్నాలు సర్వశక్తిమంతుడైన దేవుని కొరకు మన ప్రేమను హెచ్చించుటపై కేంద్రీకరించబడి మరియు ఇతరులకు మన హృదయాలు విశదపరచబడిన యెడల మనము సరియైన లక్ష్యమును కనుగొన్నామని మరియు గురి చూస్తున్నామని—యేసుక్రీస్తు యొక్క నిజమైన శిష్యులము అవుతున్నామని మనము ఎరుగుదుము.

## వివరణలు

1. మత్తయి 22:36--40.
2. మోషైయ 18:9 చూడుము.
3. మత్తయి 22:40 చూడుము.

## ఈ సందేశము నుండి బోధన

ఈ సందేశము బోధించకముందు, మీరు “మన రక్షకుని యొక్క ప్రేమ” పాడగలరు కీర్తనలు 113). తరువాత వారి జీవితాలలోని “లక్ష్యాల” పై ప్రతిఫలించుటకు మీరు దర్శించు వారిని ప్రోత్సహించుటకు ఆలోచించుము. “మీ దేవుడైన ప్రభువును ప్రేమించుము మరియు మీ వలె మీ పొరుగువారిని ప్రేమించుము,” (మత్తయి 22:37, 39 చూడుము) ---ఎల్లప్పుడు వారి క్రియలను నడిపిస్తున్నట్లు నిశ్చయించుటకు విధానాలను మీరు చర్చించవచ్చు. . క్రీస్తుపై మీ స్వంత జీవితమును కేంద్రీకరించిన ప్రత్యేక విధానాలను కూడా మీరు పంచుకొనగలరు మరియు అది మిమ్మల్ని ఎలా దీవించిందో సాక్ష్యమును మీరు పంచుకొనగలరు.

# యువత

## ఒక చిరునవ్వు ప్రత్యేకతను చేయగలదు

మన క్రియల కొరకు మనము కలిగియుండగల రెండు లక్ష్యములను అధ్యక్షులు ఉక్ డార్ఫ్ గుర్తించారు: దేవుని ప్రేమించుట మరియు మన పొరుగువారిని ప్రేమించుట. కాని కొన్నిసార్లు ఇతరులను ప్రేమించుట సులువైనది కాదు. మీ జీవిత కాలమంతటా ఇతరులతో

పరస్పర సంభాషణ కష్టమైనదిగా కనబడు సమయాలు ఉండవచ్చు---బహుశా ఎవరైనా మిమ్మల్ని గాయపరచియుండవచ్చు లేక మీకు వేరొకరితో సంభాషణ లేక సఖ్యత కష్టమైనది కావచ్చు. ఈ క్షణములందు, స్నేహితులు, కుటుంబము, పరలోక తండ్రి, మరియు యేసు క్రీస్తు నుండి మీరనుభవించిన ప్రేమను గుర్తుంచుకొనుటకు ప్రయత్నించుము. ఆ పరిస్థితులలో మీరనుభవించిన సంతోషమును గుర్తుంచుకొనుము మరియు అటువంటి ప్రేమను అనుభూతిచెందుటకు, ప్రతిఒక్కరు అవకాశమును కలిగియున్న యెడల, ఊహించుటకు ప్రయత్నించుము. ప్రతీఒక్కరు దేవుని యొక్క కుమార్తె లేక కొడుకు అని ఆయన, మరియు మీ ప్రేమను అర్హతగా కలిగియున్నారని గుర్తుంచుకొనుము.

మీ జీవితములో మీరు సఖ్యత కలిగియుండుట కష్టమైన ఒక ప్రత్యేకమైన వ్యక్తి గురించి ఆలోచించుము. వారిని మీ ప్రార్థనలందు చేర్చుము మరియు వారికి మీ హృదయమును తెరవమని పరలోక తండ్రిని అడుగుము. త్వరలో ఆయన ఎలా చూస్తారో ప్రేమకు అర్హులైన ఆయన బిడ్డలలో ఒకరిగా వారిని మీరు చూడగలుగుతారు.

మీరు ప్రార్థన చేసిన తరువాత, వారికోసం ఏదైన మంచిని చేయుము ఒక పరస్పర కార్యక్రమానికి లేక స్నేహితులతో బయటకు వారిని ఆహ్వానించుము. హోమ్ వర్క్ పనితో సహాయపడతానని అడుగుము. “హాలో” అని పలుకరించుము మరియు వారి వైపు చిరునవ్వు నవ్వుము. చిన్న విషయాలు మీ ఇరువురి జీవితాలలో ప్రత్యేకతను చేయగలవు!

# పిల్లలు

## గురి

సువార్త లక్ష్యమును సాధన చేసే దాని వలె ఉన్నదని అధ్యక్షులు ఉక్ డార్ఫ్ చెప్పారు. అత్యంత ముఖ్యమైన విషయాల కొరకు మనము లక్ష్యముంచాల్సిన అవసరమున్నది. అత్యంత ముఖ్యమైన ఆజ్ఞలు దేవుని ప్రేమించుట మరియు ఇతరులను ప్రేమించుట. ఈ రెండు విషయాలపై మనము దృష్టి సారించిన యెడల, మనము ప్రతీసారి గురిని తాకగలము.

ఒక కాగితముపై ఒక్క పెద్ద లక్ష్యమును గీయుము. తల్లి లేక తండ్రి క్రింది జాబితాను చదవమని అడుగుము. జాబితాలోని ఒక విషయము ఏదైనా దేవునికి మరియు ఇతరులకు మన ప్రేమను చూపుటకు సహాయపడిన యెడల, దానిని వ్రాయుము లేక లక్ష్యము మధ్యలో దానిని గీయుము.

మీ బొమ్మలు పంచుకొనుము

చాక్లెట్ దొంగిలించుము

సంఘానికి వెళ్ళుము

ఎవరినైన చెడ్డ పేరుతో పిలువుము

మీ ప్రార్థనలు చెప్పుము

ఎవరినైన హత్తుకొనుము

© 2017 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. ఆంగ్ల ఆమోదము: 6/16. ప్రథమ అధ్యక్షత్వ సందేశము, జనవరి 2017, Telugu 97921 421

# ఉపశమన సమాజము యొక్క ఉద్దేశము

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

ప్రార్థనాపూర్వకంగా ఈ విషయమును చదువుము మరియు దేనిని పంచుకోవాలో తెలుసుకొనుటకు ప్రేరేపణ కొరకు వెదకుము.

ఉపశమన సమాజము యొక్క ఉద్దేశము "నిత్య జీవము యొక్క దీవెనల కొరకు స్త్రీలను సిద్ధపరచుట," అని ఉపశమన ప్రధాన అధ్యక్షురాలు లిండా కె. బర్టన్ అన్నారు. 1 విశ్వాసము, కుటుంబము, ఉపశమనము ద్వారా మనము "కార్యములో ముఖ్యమైన మన భాగములో" ఒడంబడిక చేసుకున్నాము. 2

ఉపశమన సమాజము "తాత్కాలిక మరియు ఆత్మీయమైన కార్యము," అని ఉపశమన సమాజము ప్రధాన అధ్యక్షత్వములో మొదటి సలహాదారిణి కారోల్ ఎమ్. స్టీఫెన్ అన్నారు: "రక్షకుని కాలములో దానినే స్త్రీలు చేసారు, మరియు దానిని చేయుట మనము కొనసాగిస్తున్నాము." 3

యేసు ఒక ప్రవక్త అని ఇతరులకు చెప్పుటకు తన నీళ్ళ కుండను వదలి పరుగెత్తిన బావి వద్ద సమరయ స్త్రీని మనము చూచినప్పుడు (యోహాను 4:6—42 చూడుము) లేక తన జీవితకాలమంతటా సంతోషముగా ఇతరులకు సేవ చేసిన ఫీబే, (రోమా 16:1—2 చూడుము) రక్షకుని కాలములో క్రీస్తు రాకడలో చురుకుగా పాల్గొన్న స్త్రీల మాదిరులను మనము చూసాము. ఆయనే నిత్య జీవమునకు మన మార్గమును తెరిచాడు (యోహాను 3:46 చూడుము).

తమ స్వంత నిర్మాణమును రూపించుటకు 1842లో శారా కింబల్ ఇంటిలో సమావేశమైన నావూ ఇల్లినాయిస్ లో మన అగ్రగామి సహోదరులను మేము చూసినప్పుడు, ఉపశమన సమాజమును ఉనికిలో మరియు యాజకత్వముతో వరసగా తెచ్చుటకు దేవుని యొక్క ప్రణాళికను మనము చూసాము. ఏలైజా ఆర్. స్నో నిర్మాణమును వ్రాసినప్పుడు, ప్రవక్త జోసఫ్ స్మిత్ దానిని పునర్వీక్షించాడు. స్త్రీలు నిర్మాణముగా ఏర్పడే వరకు సంఘము పూర్తిగా ఏర్పాటు చేయబడదని అతడు గ్రహించాడు. ప్రభువు వారి అర్పణను అంగీకరించాడు కాని ఇంకా మంచిది ఉన్నదని అతడు అన్నాడు. "యాజకత్వము యొక్క నమూనా ప్రకారము యాజకత్వము క్రింద స్త్రీలను నేను ఏర్పాటు చేస్తాను," అతడు అన్నాడు. 4

"ఉపశమన సమాజము, కేవలము లోకములో మేలు చేయుటకు ప్రయత్నిస్తున్న మరొక గుంపు కాదు. అది ప్రత్యేకమైనది. అది 'ఇంకా మేలైనది' ఎందుకనగా అది యాజకత్వపు అధికారము క్రింద ఏర్పాటు చేయబడింది. దాని నిర్మాణము భూమిమీద దేవుని యొక్క కార్యమును విశదపరచుటకు అవసరమైన మెట్టు."5

## అదనపు లేఖనాలు మరియు సమాచారము

సిద్ధాంతము మరియు నిబంధనలు 25:2-3; 10; 88:73; reliefsociety.lds.org

### వివరణలు


1. Linda K. Burton, in Sarah Jane Weaver, "Relief Society Celebrates Birthday and More March 17," Church News, Mar. 13, 2015,news.lds.org.
2. Linda K. Burton, in Weaver, "Relief Society Celebrates Birthday."
3. Carole M. Stephens, in Weaver, "Relief Society Celebrates Birthday."
4. Joseph Smith, in Daughters in My Kingdom: The History and Work of Relief Society (2011), 11–12.
5. Daughters in My Kingdom, 16.


## దీనిని భావించుము

స్త్రీలు తమ కొరకు పరలోక తండ్రి యొక్క దైవిక పాత్రను నెరవేర్చుటకు మరియు వారిని నిత్య జీవమునకు నడిపించుటకు ఉపశమన సమాజము ఎలా సహాయపడుతుంది?

© 2017 by Intellectual Reserve, Inc. All rights reserved. Printed in USA. English approval: 6/16. Translation approval: 6/16. Translation of © 2016 by అన్ని హక్కులు కలిగియున్నది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. దర్శించి బోధించు సందేశము, జనవరి 2017, Telugu 97921 421